క్లుప్తంగా

బీఆర్ఎస్ హయాంలోనే పాలకుర్తి అభివృద్ధి



దేవరుప్పుల/కొడకండ్ల: బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలో ఇటీవల జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగిసిన వేళ పర్వతగిరిలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దంపతులు పల్ల భార్గవి సుందర్‌రామిరెడ్డి, మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషమ్, జ్యోతి, వీరసోములు, అందె యాకయ్య, చెంచు మణెమ్మ, కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, మేడ కళ్యాణి, గిరి, గొడుగు సుజాత, తోటకూరి రేణుక, దుబ్బాక కవిత, యాకు, ఉపేందర్, ఆశాజ్యోతి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కావ్యను కలిసిన నాయకులు



పాలకుర్తి టౌన్: వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యను ఆదివారం హనుమకొండలోని ఆమె స్వగృహంలో మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నాయకులు డాక్టర్ జీవై సోమయ్య, గాదెపాక సోమయ్య, బుర్క కుమార్, పసులాది యాకస్వామి, ఎడవెల్లి సుభాష్, పసులాది ఐలయ్య, గాదెపాక యాకయ్య, గాయాల సాలయ్యలు కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఝాన్సీరెడ్డిని కలిసిన మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి

పాలకుర్తి: పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

ఎమ్మెల్సీ సారయ్యను కలిసిన నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వ రాజు సారయ్యను ఘన్‌పూర్ రజక సంఘం నాయకులు ఆదివారం హనుమకొండలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం నాయకులు పొన్న శ్రీనివాస్, పొన్న రవి, పొన్న భిక్షపతి, సత్యనారాయణ, రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన డాక్టర్ చిర్ర సుమన్-హరీష్ కుమారులు చిర్ర అకిర నందన్, గౌతమ్ సిద్ధార్థలు ఆదివారం కరాటేలో పర్పుల్ బెల్ట్ సాధించారు. హనుమకొండలోని గురు కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న వీరు ఇటీవల నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చి పర్పుల్ బెల్ట్ సాధించారు. వీరిని మాస్టర్ చంద్రశేఖర్ అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: రెండేళ్ల నుంచి కుంగిన మోరీని అధికారులు, మున్సిపల్ చైర్మన్ పట్టించుకోవడం లేదని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. ఆదివారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కుంగిన మోరీని పరిశీలించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జనగామ రూరల్: మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ మహిళా కళాశాల (స్టేషన్ ఘన్‌పూర్) జనగామలోని పెంబర్తిలో ఉన్న కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ అధికారి ఎన్‌వీఎన్ చారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9లోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని బీఏ, బీకాం, బీఎస్సీ గ్రూప్‌లో ఖాళీలు, అర్హతల్ని బట్టి అడ్మిషన్లు తీసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 98666 10429 నంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు.

సీఎం గారూ స్పందించండి!



సాక్షి ఎఫెక్ట్..

జనగామ: జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రిలో వేడితో విలవిల్లాడుతున్న గర్భిణి, బాలింతలు, పిల్లలు, సహాయకుల కష్టాలను చూసి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని అనిల్ కుమార్ గౌడ్ ఆదివారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనంతో సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎక్స్‌లో విజ్ఞప్తి చేశారు. వేడికి విలవిల శీర్షికన ఆదివారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆయన సమస్య పరిష్కారం కోసం తనవంతుగా ఎక్స్‌లో ఫిర్యాదు చేశారు. ఓపీ సమయంలో వైద్య పరీక్షల కోసం నిరీక్షించే సమయంలో పై రూఫ్ నుంచి వచ్చే ఎండకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు.

మమ్ముల్ని రోడ్డున పడేయొద్దు

- చిరు వ్యాపారుల ఆవేదన
- బస్టాండ్ ఎదుట దుకాణాలు తొలగించవద్దని వేడుకోలు



రోడ్డు పక్కన పండ్లు అమ్ముకుంటున్న చిరు వ్యాపారులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన బస్టాండ్ వద్ద పండ్ల దుకాణాలు, జ్యూస్‌సెంటర్లు, పూలు, గాజుల షాపులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న పలువురు చిరు వ్యాపారుల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారనుంది. బస్టాండ్ ఎదుట ఉన్న ప్రదేశంలో దాదాపు ముప్పై ఏళ్లుగా చిరు వ్యాపారులు చిన్నపాటి దుకాణాలను నిర్వహిస్తున్నారు. అయితే రెండేళ్ల క్రితం జాతీయ రహదారి విస్తరణ కావడంతో వారి దుకాణాలను కుదించి నడుపుకుంటున్నారు. ఆర్టీసీ వారు టెండర్లు నిర్వహించి బస్టాండ్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్నారు. కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయి ప్రారంభిస్తే చిరు వ్యాపారులకు రోడ్డు పక్కన దుకాణాలు నడుపుకునేందుకు అవకాశం లేకుండా పోతుంది. దీంతో ఏళ్ల తరబడి ఇక్కడే షాపులు నిర్వహిస్తూ కుటుంబాలు పోషించుకుంటున్న చిరు వ్యాపారుల బతుకులు రోడ్డున పడనున్నాయి. మరో నెలరోజుల్లో షాపింగ్ కాంప్లెక్స్ పూర్తయి టెండరుదారులు దుకాణాలు ఏర్పాటు చేసుకోనున్నారు. అయితే తమ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఏళ్ల తరబడి ఇక్కడ చిరువ్యాపారాలు చేసుకునే వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆర్టీసీ అధికారులు స్పందించాలని, బస్టాండ్ వద్ద చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా ప్రత్యామ్నాయంగా తమకు అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు. లేదంటే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వాపోతున్నారు.

ముప్పై ఏళ్లుగా పండ్లు అమ్ముకుంటున్నాం



బస్టాండ్ ముందు ఉన్న ప్రదేశంలో చిన్న అడ్డా ఏర్పాటు చేసుకుని దాదాపు ముప్పై ఏళ్లుగా పండ్లు అమ్ముకుని జీవిస్తున్నాం. ఇప్పుడు ఇక్కడ నుంచి వెళితే జీవనోపాధి లేదు. బస్టాండ్ ఆవరణ సమీపాన చిరు వ్యాపారులకు స్థలం కేటాయించి ఆదుకోవాలి.

– కుంభం సునీత, ఘన్‌పూర్

మా కుటుంబాలు రోడ్డున పడతాయి



బస్టాండ్ వద్ద గాజులు, బొట్టు బిళ్లలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాం. చిన్న డబ్బా దుకాణాలతోనే మాకు జీవనోపాధి. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో మా డబ్బాలను తొలగిస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయి.

–ఎస్.మణెమ్మ, చిరు వ్యాపారి

కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల: గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా అసెంబ్లీ ఎన్నికల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల వరకు కాంగ్రెస్ ప్రజాపాలనకు ఆకర్షితులై జననీరాజనం పలుకారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. ఆదివారం మండలంలోని బంజర గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంటింటా సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి పాలనను బలపర్చేలా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు పాటుపడాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో భాషెట్టి సోమయ్య, ధరావత్ రవి,జగన్, సంగి సోమయ్య,లచ్చమ్మ, పద్మ, పశువుల మల్లయ్య, గడ్డం చిన్న మల్లయ్య, తేదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల సురేష్‌బాబు, కాసారపు ధర్మారెడ్డి, రామచంద్రునాయక్,తోటకూరి పాండు కృష్ణ, వంగ దశరథ, బోనగిరి యాకస్వామి, దొపాటి నర్సయ్య, బంజర గ్రామ పార్టీ అధ్యక్షులు దవేరా విరాస్వామీ తదితరులు పాల్గొన్నారు.

మొరం తరలిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి



మట్టి తీసిన పొలం వద్ద బాధితుడు హరీశ్

చిల్పూరు: తన పట్టా వ్యవసాయ భూమి నుంచి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తున్న వారిపై చర్య తీసుకోవాలంటూ ఆదివారం మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన రంగు హరీశ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ సమీపంతోని సర్వే నంబర్ 333, 334లో 3.20 ఎకరాల వ్యవసాయ భూమిలో ఇసుక, మొరంను గ్రామానికి చెందిన కొంత మంది తన పొలం చుట్టూ ఉన్న ఖనీలు విరుగగొట్టి జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా మొరం తరలించారన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులతో పూర్వవిద్యార్థులు

దేవరుప్పుల: మండలంలోని సీతారాంపురం ప్రాథమికోన్నత పాఠశాలలో 2007–08 బ్యాచ్ ఏడో తరగతికి చెందిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత చిన్ననాటి మిత్రులు కలుసుకొని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని బాగోగులను తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జీవిత పయనంపై వివరించి గురువులు అభ్యున్నతిని కొనియాడారు. అనంతరం గురువులను సన్మానించి ఆత్మీయ జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సునీత, ఉపాధ్యాయులు విజయ, పరవస్తు రజిత, సంగి రాములు, బి.అంజయ్య, మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, పూర్వ విద్యార్థులు మౌనిక, తస్లీమా, శ్రీను, మల్లిఖార్జున్, సంధ్య, అనూష, సతీష్, నాగరాజు, స్వామి, రమ, లావణ్య, కరుణశ్రీ,సోమన్న, రాజు, నరేష్, సోమేశ్వర్, ఉమ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట ఉన్నత పాఠశాలలో 2003–2004 పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ తోటి విద్యార్థి పటేల్‌గూడెంకు చెందిన డి. శ్రీనివాస్ అనారోగ్యంతో ఉండగా ఆదివారం బాల్య మిత్రులంతా రూ.50వేల ఆర్థికసాయం అందించారు. బాల్యంలో పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు ప్రకాష్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు రాములు, ఉపేందర్, కుమార్, మహేష్, భాగ్యలక్ష్మి, సునీత, సంతోష్ తదితరులు కుటుంబ సభ్యులకు అందజేశారు.

వెండి గిన్నె బహూకరణ



దాతలు అందించిన వెండిగిన్నె

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం వెండి గిన్నెను అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లికి గ్రామానికి చెందిన పోలు వెంకటేశ్వర్లు–నాగమణి దంపతులు ఉదయం ఆలయానికి చేరుకుని అర్చకుల వేద మంత్రాల నడుమ అష్టోత్తర పూజల్లో పాల్గొన్న అనంతరం ఆలయ ఈఓ భాగం లక్ష్మిప్రసన్న, ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులకు వెండి గిన్నెను అందజేశారు.

సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం



స్వర్ణ ప్రాశణ వేస్తున్న కోటిరెడ్డి

జనగామ: సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి రోజు వ్యాయామం, యోగా చేయాలని గుండె వైద్య నిపుణుడు డాక్టర్ వణుకూరి కోటిరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రం హైదరాబాద్ రోడ్డులోని వేద ఆయుర్వేదిక్ పంచకర్మ– వెల్‌నెస్ హాస్పిటల్ డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో పుష్యమి నక్షత్రం పురస్కరించుకుని ఆదివారం 0–16 ఏళ్ల పిల్లలకు ఉచితంగా స్వర్ణ ప్రాశణ అందించగా, ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఛాతి భాగంలో నొప్పిగా ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు. స్వర్ణ ప్రాశణ తీసుకోవడం వల్ల పిల్లల్లో మేధాశక్తి, ఎముకల పటిష్టత, రోగనిరోధక పెరగడం, జీర్ణశక్తిని పెంచడంతో పాటు చర్మకాంతికి చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ఉదయం నిద్ర లేవగానే పిల్లలు 30 నిమిషాల పాటు సూర్యకాంతిలో ఉండేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. వేదలో ఏడాది నుంచి స్వర్ణ ప్రాశణ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

స్కావెంజర్‌లను నియమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

జనగామ రూరల్: రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్‌లను నియమించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా స్థాయి విస్తృత కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బదిలీలు పదోన్నతులు సజావుగా సాగేలా ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లోమంగు జయప్రకాష్, హేమలత, సుధాకర్, శ్రీనివాస్, జ్యోతి శ్రీహరి, ముషీర్ ఖాన్, వెంకటాద్రి, కృష్ణ, వెంకటేశ్వర్లు, బాబయ్య, కనకయ్య, శ్రీధర్, ఆగయ్య, రాములు, జంపయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

శివాలయ పునర్నిర్మాణ కమిటీ ఎన్నిక



ఆర్థికసాయం అందిస్తున్న దాతలు

జనగామ: పట్టణంలోని బతుకమ్మకుంట దుర్గామాత దేవాలయ ఆవరణలోని శివాలయం పునర్నిర్మాణానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం బతుకమ్మకుంటలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య అధ్యక్షతన సమావేశానికి వివిధ సామాజిక వర్గాలకు చెందిన కుల పెద్ద మనుషులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు హాజయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మేడ శ్రీనివాస్, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారి గజ్జెపల నర్సిరెడ్డి, బాల్దె మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్ధాంతి కృష్ణమాచార్య ఆదేశాల మేరకు ఆగస్టు 9న శివాలయ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తీర్మాణించారు. ఆలయ నిర్మాణం కోసం దాతలు కర్రె శ్రీనివాస్, బాల్దె మల్లేశం ఒక్కొక్కరు రూ.లక్షచొప్పున అందించగా మరికొందరు కూడా సహాయం అందించారు. ఈ సమావేశంలో మల్లిగారి చంద్రకళ రాజు, గజ్జెల నర్సిరెడ్డి, మచ్చ బాల నరసయ్య, శ్రీను, శ్రీ విజయ దుర్గ మాత ఆలయం కమిటీ అధ్యక్షుడు పిట్టల సత్యం, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్రె శ్రీనివాస్, పిట్టల కుమార్, మల్లయ్య, ఉడుగుల కిష్టయ్య, నీలా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా అభివృద్ధి చేసుకుందాం..



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌నాయక్

కొడకండ్ల: సమష్టి భాగస్వామ్యంతో బోడోనికుంట తండాను అభివృద్ధి చేసుకుందామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. ఆదివారం తండాలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిల సహకారంతో తండాలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో వసతులు, సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్స్, భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రవినాయక్, నాయకులు నర్సింహ్మా, సూర్య, సురేష్, రాజు, శంకర్, రాంధన్, రజిత, లలిత తదితరులు పాల్గొన్నారు.

నివాళి

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామ కారోబార్ కొమురెల్లి శ్రీనివాస్ తండ్రి నర్సయ్య మృతి పట్ల మండల పంచాయతీ ఉద్యోగుల సంఘం సంతాపం ప్రకటించింది. ఆదివారం మృతదేహాన్ని సందర్శించి పూల మాలను వేసి నివాళులర్పించారు. పంజాల తారశ్రీధర్‌గౌడ్, బీజేపీ నేత గీస సందీప్, పలు పార్టీల నేతలు ఉన్నారు.

దేవరుప్పుల : మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పులిగిల్ల ముత్తయ్య ఆదివారం ఆకాల మరణం పొందగా ఆయన మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు సంగి కుమార్, నాయకులు బోనగిరి యాకస్వామి,తోటకూరి పాండుకృష్ణ తదితరులు ఉన్నారు.

వర్గీకరణ సాధనకు పోరాడాలి



జనగామ రూరల్: నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



రఘునాథపల్లిలో..

జనగామ రూరల్: వర్గీకరణ సాధనకు మాదిగలు పోరాడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు కిశోర్, తాళ్లపల్లి కుమార్, రవీందర్, సుధాకర్, ఉదయ్, చరణ్, తేజ , రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: మండలకేంద్రంలో ఆదివారం మహాజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్‌చార్జ్ దర్శనాల రవి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్‌మాదిగ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్, మచ్చ అబ్బయ్య, సుంచు సురేందర్, గందమాల ఉదయ్‌కిరణ్, నక్క సురేష్, తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మంద కృష్ణమాదిగ నేతృత్వంలో కొనసాగిన హక్కుల పోరాటంతోనే ఎస్సీలకు సముచిత ఆత్మగౌరవం లభించిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ్మ అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు కడవెండి తదితర గ్రామాల్లో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, బెజుగం ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చుక్క సోమయ్య , కొంగరి రాములు , పడమటింటి యేసు , జేరిపోతుల కిష్టయ్య , జూలు రవి , పడమటింటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైస రాజశేఖర్, అల్వాల నర్సింగారావు, రాజు, కుమారస్వామి, ప్రసాద్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, సిద్దులు, స్వామి, నవీన్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం సందర్భంగా జెండాను మండల ఇన్‌చార్జ్ అరూరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజల కోసం ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమాలను తెలిపారు. నాయకులు నలిమెల నాగరాజు, జీడి జీవన్, జీవక్రాంతి, నలిమెల రాజయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీల వర్గీకరణ సాధనయే ఎమ్మార్పీఎస్ ప్రధాన లక్ష్యమని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ గాదె శ్రీధర్‌మాదిగ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటాలతో పలు అంశాల్లో విజయం సాధించామని, త్వరలో ఎస్సీల వర్గీకరణ జరగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు గోవింద ఇసాక్, ఐలపాక శ్రీను, చేపూరి రాజశేఖర్, మేడ స్వామి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: సామాజిక ఉద్యమ చరిత్రలో ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా ప్రజల హృదయాల్లో నిలిచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇన్‌చార్జ్ రవీందర్ జెండా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, గుమ్మడవెల్లి మాజీ ఉపసర్పంచ్ రవీందర్, ప్యాట రాజు, రాంచందర్, నక్క వంశీ, పవన్, రాంనర్సయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకుడు చెరిపెల్ల కుమార్ మాట్లాడుతూ సంఘం ఆవిర్భవించి 30 సంవత్సరాల పూర్తి అవుతుందని, సంఘాన్ని స్థాపించిన మంద కృష్ణ చేసే ఉద్యమాల కోసం ప్రజలు మరింత సహకరిస్తారన్నారు. అంతకుముందు జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు జలగం నరేష్, యాదగిరి, రాంచంద్రం, అశోక్, నాగరాజు, అరుణ, కళమ్మ,సాలమ్మ తదితరులు ఉన్నారు.